


# కరపత్రం

SINCE 2014


బుధవారం ఫిబ్రవరి 19 2025 | సంపుటి :0 | సంచిక : 128 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | వెల 2రూ. | పేజీలు: 4



## సైబర్ నేరాల సొమ్ము రికవరీల్లో సైబరాబాద్

# పోలీసుల ముందంజ

సైబర్ నేరాలకు పరిష్కారాలను కనుగొనడమే లక్ష్యంగా హెచ్ఐసీసీలో 'షీల్డ్ 2025 సదస్సు జరుగుతోంది.




### సైబర్ నేరాల రికవరీపై సీఎం రేవంత్ రెడ్డి:

- సైబర్ నేరాల దర్యాప్తులో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని ప్రశంస.
- తెలంగాణలో ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు.
- 2023లో కొత్తగా 7 సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు స్థాపన.
- నేరాల శైలి మారుతున్నందున ప్రజలు, ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలి.

మిగతాది 2లో




# ఏటీఎం కార్డ్ సైజులో కొత్త స్మార్ట్ రేషన్ కార్డ్స్..!




2 లో

# ఎస్సీ వర్గీకరణ..

### ఏకసభ్య కమిషన్ కాలపరిమితి పొడిగించిన




2 లో

తెలంగాణలో ఎస్సీ వర్గీకరణపై సమగ్ర అధ్యయనం చేసేందుకు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ కాలపరిమితిని ప్రభుత్వం మరోసారి పొడిగించింది.

### లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన

# సీఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు



© REUBEN SINGH

2 లో

### కేసీఆర్ హయాంలో నేరాలు చేయాలంటే

# వెన్నులో వణుకు పుట్టేది



2 లో

సూర్యాపేట : కేసీఆర్ హయాంలో మహిళలపై నేరాలు చేయాలంటే వెన్నులో వణుకుపుట్టేది అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని కవిత మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు.

14 నెలల్లో 30 సార్లు ఢిల్లీ వెళ్ళిన సీఎం రేవంత్ రెడ్డి అని కవిత పేర్కొన్నారు. ఎవరు ఏమనుకున్నా ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంటా అన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారు. ఏ ఒక్క అంశంపై ముఖ్యమంత్రి ఆలోచన చేయకుండా పాలిస్తున్నారు. మహిళలకు ఒక్క కార్యక్రమాన్ని కూడా చేయని కాంగ్రెస్ ప్రభుత్వం.

# మేడిగడ్డను వాడుకోక తెలంగాణను ఎండబెడుతున్నారు

రేవంత్ సర్కార్‌పై ఎమ్మెల్సీ కవిత ఫైర్

2 లో

## స్థానిక ఎన్నికలు వస్తున్నాయనే మళ్లీ కాంగ్రెస్ నేతల నాటకాలు: కేటీఆర్



ఆమన్‌గల్: కాంగ్రెస్ పాలనతో ఏ వర్గమూ సంతోషంగా లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని ఆ పార్టీ నేతలు మళ్లీ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ మోసపోతే ఎవరూ కాపాడలేరన్నారు. రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమన్‌గల్‌లో నిర్వహించిన రైతు మహాధర్నాలో కేటీఆర్ మాట్లాడారు.

"కేసీఆర్ హయాంలో రైతు రాజులా బతికాడు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక సోనియాగాంధీ పుట్టినరోజు రెండుసార్లు వచ్చింది.. కానీ రుణమాఫీ 25 శాతం కూడా కాలేదు. 35 సార్లు దిల్లీ విమానం ఎక్కారు.. 35 పైసలూ తీసుకురాలేదు. అప్పులు కట్టలేదని రైతుల తలుపులు ఎత్తుకెళ్లారు.. రేపో మాపో పుస్తెలతాడు కూడా లాక్కెళ్లిపోతారు.

ఓట్ల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయాలి. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అని డ్రామాలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి తెలియదు. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌తో పాటు సొంత ఊరు, అత్తగారి ఊరు కల్వకుర్తిలో ఏమైనా చేశారా? అని అడగడానికి ఇక్కడకు వచ్చాం. కులగణన పేరుతో బీసీలను రేవంత్‌రెడ్డి మోసం చేశారు" అని కేటీఆర్ ఆరోపించారు.

# బీసీల జనాభా ఎందుకు తగ్గిందో రేవంత్ చెప్పాలి

- కులగణనపై భాజపా అనుకూలం అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.
- కాంగ్రెస్ ప్రభుత్వానికి కులగణనపై చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.
- బీసీల జనాభా తగ్గడంపై సీఎం రేవంత్‌రెడ్డి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.
- కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు భారీ నిధులు మంజూరు చేసిందని పేర్కొన్నారు



2 లో

హైదరాబాద్: రాష్ట్రాల వారీగా కులగణనకు భాజపా అనుకూలమని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో బీసీల జనాభా ఎందుకు తగ్గిందో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెలంగాణ హైకోర్టులో వాదనలు వినిపిస్తూ కుప్పకూలిన న్యాయవాది



2 లో

హైదరాబాద్: తెలంగాణ హైకోర్టులో విషాద ఘటన చోటు చేసుకుంది. కోర్టు హాలులో న్యాయవాది కుప్పకూలిన ఘటన తోటి న్యాయవాదులను కలచివేసింది.

# సంపాదకీయం

## స్వదేశీ ఏఐ అభివృద్ధి ఏది?

కృత్రిమ మేధస్సు (ఏఐ%–నా×%) ప్రపంచ సాంకేతిక దృశ్యాన్ని మార్చుతున్న యుగంలో, భారతదేశం ఒక కీలకమైన మలుపు దగ్గర ఉన్నది. ఐటీ శక్తిగా మన దేశానికి ఎంతో ఖ్యాతి, విశాలమైన సాంకేతిక ప్రతిభ ఉన్నప్పటికీ, ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం ఇంకా స్వంతంగా ఏఐ ప్లాట్‌ఫామ్‌లను అభివృద్ధి చేయలేదు. టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ దిగ్గజాలను ప్రపంచానికి అందించిన దేశం మనది. కానీ %హజూవఅూ×% నుంచి విడుదలైన %జష్ట్రఖ్‌ఈూ%కు లేదా చైనాకు చెందిన %ణవవజూావవన%కు సమానమైన స్వంత ఏఐ ఉత్పత్తులను మనం ఇంకా తయారు చేయలేదు. ఈ లోటు ఇప్పుడు మన ముందు ఒక పెద్ద సవాలును నిలబెట్టింది: అది సేవా ప్రదాత స్థాయి నుంచి ఉత్పత్తి సృష్టికర్త స్థాయికి ఎదగాల్సిన సవాలు. ఈ దిశగా పెట్టుబడి, పరిశోధనలతో పాటు%–% ప్రభుత్వ %–% ప్రైవేట్ సంస్థల మధ్య మరింత సమగ్ర సహకారం అవసరం.

భారతదేశంలో కొన్ని ఏఐ అంకుర సంస్థలు లేకపోలేదు. కానీ భారీగా నిధులు పొందిన పాశ్చాత్య, చైనీస్ ప్రత్యర్థులతో అవి పోటీపడలేక ఇబ్బందిపడుతున్నాయి. ఏఐ అభివృద్ధికి కావాల్సిన మౌలిక సదుపాయాలు పరిమితంగా లభించడం, అధిక కంప్యూటింగ్ ఖర్చులు, అంకితభావంతో కూడిన ఏఐ పరిశోధనా కేంద్రాల కొరత ఇక్కడ అడ్డంకులుగా ఉన్నాయి. ప్రపంచ స్థాయిలో పోటీ పడగల స్వదేశీ ఏఐను అభివృద్ధి చేయాలంటే ముందుగా ఈ సమస్యలను పరిష్కరించడం అత్యవసరం.

సరైన మౌలిక సదుపాయాలు, నిధులు లేకుండా, స్వదేశీ ఏఐ అభివృద్ధి దాదాపు అసాధ్యం! ప్రస్తుతం దేశంలో అధునాతన ఏఐ మోడల్‌లకు శిక్షణ ఇవ్వడానికి అవసరమైన పెద్ద స్థాయి కంప్యూటింగ్ క్లస్టర్‌లు, అధిక శక్తిగల జీపీయూలు తదితర మౌలిక సదుపాయాలు లేవు. ఓపెన్‌ఏఐ వంటి కంపెనీలు బిలియన్ల డాలర్ల పెట్టుబడులను పొందుతున్నాయి (మైక్రోసాఫ్ట్ నుంచి %వి%13 బిలియన్ల మద్దతుతో సహా). భారతదేశంలో ఏఐ ఆవిష్కరణల కోసం వెంచర్ కాపిటల్ ఇంకా శైశవ దశలో ఉన్నది. పెట్టుబడిదారులు దీర్ఘకాలిక పరిశోధన ప్రాజెక్టుల కంటే త్వరిత రాబడులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ పెట్టుబడి కొరత ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల అత్యాధునిక ఏఐ సాంకేతికతలను అభివృద్ధి చేయకుండా మన దేశాన్ని అడ్డుకుంటున్నది. ఈ అడ్డంకిని అధిగమించాలంటే ప్రభుత్వం మౌలిక సదుపాయాల విషయంలో చొరవ చూపాలి. ప్రభుత్వ నిధులతో నడిచే సూపర్ కంప్యూటింగ్ సౌకర్యాలు, అంకితభావంతో కూడిన ఏఐ పరిశోధనా కేంద్రాల స్థాపన, ప్రపంచ స్థాయి ఆవిష్కరణలకు అవసరమైన వనరులు ప్రభుత్వం కల్పించాలి.

రిలయన్స్ జియో వంటి ప్రైవేట్ సంస్థలు డిజిటల్ సౌకర్యాలను విప్లవాత్మకంగా మార్చాయి. కోట్ల మందికి వేగవంతమైన ఇంటర్నెట్‌ను అందుబాటులో ఉంచాయి. ఈ డిజిటల్ అభివృద్ధి ఆరోగ్య సంరక్షణ నుంచి, విద్య, వ్యవసాయం వరకు అన్ని రంగాల్లో విస్తృత ఏఐ వినియోగానికి పునాదిని వేయగలదు. ఇక్కడ 1.3 బిలియన్లకు పైగా పౌరులు ఆధార్‌లో నమోదు చేసుకోవటం, యూపీఐ ద్వారా నెలకు 8 బిలియన్ల లావాదేవీలు జరగడం మొదలైన ఋజువులను బట్టి పెద్దస్థాయి డిజిటల్ పరిష్కారాలను అమలు చేయగల సామర్థ్యం మన దేశానికి ఉందని అర్థమవుతుంది.

భారతదేశ విద్యా వ్యవస్థ సంవత్సరానికి 1.5 మిలియన్లకు పైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను ఉత్పత్తి చేస్తున్నది. గొప్ప ఏఐ కార్యబలాన్ని నిర్మించడానికి విశాల సామర్థ్యాన్ని అందిస్తున్నది. అయితే, ఈ ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడానికి, పాఠశాల నుండి ఉన్నత విద్య వరకు విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి. సాంకేతికతపై ఆసక్తిని పెంపొందించడానికి పాఠశాల స్థాయిలో ఏఐ అక్షరాస్యత, కోడింగ్, సమస్య పరిష్కార నైపుణ్యాలను పరిచయం చేయాలి. కళాశాల స్థాయిలో ప్రాక్టికల్ ఏఐ ప్రాజెక్టులు, అంతర్విభాగ అభ్యాసాలు, ఏఐ నైతికతపై చర్చలు అమలు జరపాలి. విశ్వవిద్యాలయాలు అధునాతన ఏఐ, మెషిన్ లెర్నింగ్, పరిశ్రమ – సమన్వయం వంటి అంశాల్లో పాఠ్య ప్రణాళికను తయారు చేయాలి. ఈ అంశంలో విద్యా సంస్థలకు పరిశ్రమలకు మధ్య వారధి ఏర్పడాలి. పరిశ్రమలలో తప్పనిసరి ఇంటర్న్‌షిప్‌లు, మెంటర్‌షిప్ కార్యక్రమాలు జరగాలి.

ఏఐ విషయంలో సమగ్ర వ్యూహం అవసరం. ఇటీవల భారత ప్రభుత్వం ప్రకటించిన రూ.10,000 కోట్లు ఈ దిశగా తీసుకున్న సరైన చర్య. ఈ పెట్టుబడి ఇంకా ఎక్కువగా, ఈ అంశంలో ప్రపంచ స్థాయిలో మన పోటీదారులతో సమానంగా ఉండాలి. అలాగే అమెరికాలోని '%ణూాూ%', లేక చైనాలోని ఏఐ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్ లాంటి ప్రత్యేక ఏఐ పరిశోధనా సంస్థను ఏర్పాటు చేయాలి. స్వదేశీ ఏఐ మోడల్స్ భారతీయ భాషలను, స్థానిక సందర్భాలను బాగా అర్థం చేసుకునేలా ఉండాలి. 22 అధికారిక భాషలు, 1600కి పైగా ఉపభాషలతో, భారతదేశంలో ఏఐ అభివృద్ధికి ప్రత్యేకమైన సవాళ్లు ఉన్నాయి. ఈ ఏఐ మోడళ్లు కేవలం భాషలను మాత్రమే కాకుండా, భారతీయ సంస్కృతీ లక్షణాలను, కమ్యూనికేషన్ సందర్భాలను అర్థం చేసుకోవాలి. దీనిని సాధించడానికి, భారతదేశం ప్రాంతీయ భాషలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టే ఏఐ పరిశోధనా కేంద్రాలను నెలకొల్పాలి. నేచరల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ ) మోడళ్ల అభివృద్ధిపై దృష్టి పెట్టి, భిన్న ప్రజా సమూహాల కోసం ప్రత్యేకమైన ఏఐ పరిష్కారాలను రూపొందించాలి. ప్రపంచ శక్తి సమీకరణాల్లో ఏఐ ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ దశలో భారతదేశం కేవలం సేవల ప్రదాతగానే మిగిలిపోతే, అంతర్జాతీయంగా తన ప్రభావాన్ని కోల్పోతుంది. స్వదేశీ ఏఐ వ్యవస్థలను అభివృద్ధి చేయడం కేవలం వ్యాపార అవకాశాల కోసం మాత్రమే కాదుబీ ఇది డిజిటల్ స్వాయత్తతకు, జాతీయ భద్రతకు సంబంధించిన అంశం. రక్షణ, సైబర్ భద్రత, ఆరోగ్య సంరక్షణ, పాలన వంటి రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషించనుంది. విదేశీ సాంకేతికతపై ఆధారపడకుండా, భారతదేశం తన స్వంత ఏఐ సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యవసరం.

భారతదేశం ఐటీ సేవా రంగంలో సాధించిన ప్రఖ్యాతిని రాబోయే దశాబ్దంలో ఏఐలోనూ సాధిస్తుందా లేదా అన్నది కీలకం. సరైన పెట్టుబడి, దూరదృష్టి, సమర్థవంతమైన అమలు ఉంటే, భారతదేశం ఒక గ్లోబల్ ఏఐ శక్తిగా ఎదగగలదు.

# సైబర్ నేరాల సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసుల ముందంజ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సైబర్ నేరాలకు పరిష్కారాలను కనుగొనడమే లక్ష్యంగా హెచ్ఐసీసీలో నిర్వహించిన 'షీల్డ్ 2025' సదస్సులో ఆయన మాట్లాడారు.

"తెలంగాణలో ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారు. గతేడాది సైబర్ నేరాల దర్యాప్తు కోసం కొత్తగా 7 పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశాం. ఒకప్పుడు ఇంట్లో చొరబడి మాత్రమే దోపిడీలు చేసేవారు. ఇప్పుడు దొంగలు ఎక్కడో ఉండి.. మన సొమ్ము దొంగిలిస్తున్నారు. నేరం ఎక్కడి నుంచి ఎవరు చేశారో కనుక్కోవడం పెద్ద సవాలుగా మారింది. నేరాల శైలి మారుతోంది. వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలి " అని అన్నారు.

అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. "సాంకేతికతతో మరిన్ని అవకాశాలు లభిస్తాయి. అయితే దానితో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డీప్‌ఫేక్, ర్యాన్సమ్‌వేర్, మాల్‌వేర్ వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. సాంకేతికత రెండు వైపులా పదును ఉన్న కత్తిలాంటిది. సైబర్ దాడుల వల్ల ఎన్నో వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. ఇటీవల ఎయిమ్స్‌పై సైబర్ దాడి జరిగింది. అమెరికాలో జరిగిన సైబర్ దాడితో విమాన రాకపోకలు స్తంభించాయి. సైబర్ నేరాల వల్ల రూ.15 వేల కోట్లను భారత్ నష్టపోతోంది" అని మంత్రి అన్నారు.

14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు ఈ కాన్‌క్లేవ్‌కు హాజరు కావడం ఆనందంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. "సైబర్ నేరాలు యూనివర్సల్ ఛాలెంజ్‌గా మారాయి. వీటిని అరికట్టేందుకు ఈ కాన్‌క్లేవ్ ఒక మంచి వేదిక. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితనానికి కేంద్రం అవార్డులు కూడా ఇచ్చింది. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లు సీజ్ చేస్తాం. రూ.183 కోట్లను 18 వేల మంది బాధితులకు అందించాం" అని వివరించారు.

## ఏటీఎం కార్డ్ సైజులో కొత్త స్మార్ట్ రేషన్ కార్డ్స్..!

మొదటిపేజీ తరువాయి

కొత్త రేషర్ కార్డులపై స్పీడ్ పెంచింది తెలంగాణ ప్రభుత్వం. ముందుగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో కొత్త రేషన్ కార్డ్స్ ఇవ్వాలని డిసైడ్ అయిన ప్రభుత్వం.. కొత్త రేషన్ కార్డులు ఎలా ఉండాలి.. డిజైన్లు, రేషన్ కార్డులపై ఫ్యామిలీ ఫోటోలు ఉండాలా?వద్దా.. అనే వాటిపై సీఎం రేవంత్ రెడ్డితో అధికారులు చర్చిస్తున్నారు. ఈ క్రమంలో కొత్త రేషన్ కార్డులను ఏటీఎం కార్డ్ సైజ్ లో స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుందని తెలుస్తోంది. ఇప్పటికే పలు రేషన్ కార్డ్ డిజైన్లను సీఎంకు చూపించారు అధికారులు .

అయితే ముందుగా లక్ష కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. వీటి కోసం షార్ట్ టెండర్లు పిలిచేందుకు సిద్ధమైంది. ప్రజాపాలన, గ్రామసభలు, మీసేవ, కులగణనలో అప్లై చేసుకున్న అర్హులకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేస్తోంది.

ముందుగా కోడ్ లేని జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులు..

ఎమెల్సీ కోడ్ అమల్లో లేని జిల్లాలో వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని సీఎం ఆదేశించిన సంగతి తెలిసిందే.. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే.. ఖమ్మం, నల్లగొండ, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలో మాత్రం ఎన్నికల కోడ్ అమల్లో లేదు. సీఎం ఆదేశాలతో ఈ మూడు జిల్లాల్లో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ షురూ కానుంది.త్వరగా కొత్త రేషన్ కార్డులు ఇచ్చి ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేస్తామని చెప్పింది ప్రభుత్వం.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సీఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు

మొదటిపేజీ తరువాయి

మక్తల్: నారాయణపేట జిల్లా మక్తల్‌లో సీఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. ఓ కేసులో రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు.. మక్తల్ సీఐ చంద్రశేఖర్, కానిస్టేబుళ్లు శివారెడ్డి, నరసింహాను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

భద్రాద్రి జిల్లాలో మరో ఘటనలో ఫారెస్టు రేంజ్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్లు ఏసీబీకి చిక్కారు. అటవీ భూమి నుంచి మట్టి తవ్వకునేందుకు రైతు వద్ద రూ.30 వేలు లంచంగా సిబ్బంది అడిగారు. దీనిపై సమాచారం అందుకున్న ఏసీబీ అధికారులు ఇల్లెందు మండల కొమరారం ఫారెస్టు రేంజ్ ఆఫీసులో దాడులు నిర్వహించారు.

## కేసీఆర్ హయాంలో నేరాలు చేయాలంటే వెన్నులో వణుకు పుట్టేది

మొదటిపేజీ తరువాయి

మహిళల అంశాలపై ముఖ్యమంత్రి కనీసం ఒక సమీక్ష చేయలేదు. మహిళలకు ప్రభుత్వం ఏమి చేయలేదు. చర్చలకు రావాలని ప్రభుత్వ పెద్దలకు సవాలు చేస్తున్నాను. కేసీఆర్ హయాంలో మహిళలకు పెద్దపీట వేశాం. మహిళా అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని కవిత గుర్తు చేశారు.

మతకల్లోలం లేని ప్రాంతం లేదు రాష్ట్రంలో. కాంగ్రెస్ పార్టీ పాలనలో శాంతి భద్రతల సన్నగిల్లాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఏ వర్గానికి కాంగ్రెస్ చేసిందేమీ లేదు. ఎస్సీ వర్గీకరణ కోసం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎస్సీ, బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నది. గందరగోళం.. కాకిలెక్కలతో రేవంత్ రెడ్డి కాలం వెల్లదీస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ గల్లా పట్టుకొని అడిగితే రైతు రుణమాఫీని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఎవరికీ సంపూర్ణంగా రుణ మాఫీ కాలేదు. రైతుభరోసా ఒక్కో గ్రామంలో సగం మంది రైతులకు కూడా రాలేదు అని కవిత తెలిపారు.

## బీసీల జనాభా ఎందుకు తగ్గిందో రేవంత్ చెప్పాలి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లో ఈటల మీడియాతో మాట్లాడారు.

"కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు భారీగానే నిధులు ఇచ్చింది. రామగుండం ఎరువుల పరిశ్రమకు రూ.6,300 కోట్లు మంజూరు చేసింది. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తోంది. మేడిన్ ఇండియాకు ప్రాధాన్యం ఇస్తోంది. సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు రూ.వేలకోట్ల రుణాలు మంజూరు చేస్తోంది. బయ్యారంలో రాష్ట్ర ప్రభుత్వమే ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయొచ్చు కదా?ప్రజలకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వమే పరిశ్రమ పెట్టొచ్చు కదా?" అని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.

## మేడిగడ్డను వాడుకోక తెలంగాణను ఎండబెడుతున్నారు..

మొదటిపేజీ తరువాయి

సూర్యాపేట : మేడిగడ్డను వాడుకోక తెలంగాణను ఎండబెడుతున్నారని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఫైర్ అయ్యారు. సాగుకు నీళ్లివ్వక రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయి.. కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తప్పక తగులుతుంది అని కవిత పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు.

తక్షణమే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగంలో తేవాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి జల విధానం లేదా..? అని ప్రశ్నించారు. తెలంగాణ నీళు మలపాలన్న సోయి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మరోపక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 199 టీఎంసీలతో బనకచర్లలో ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. కానీ మన ముఖ్యమంత్రి మాత్రం నాగార్జున సాగర్‌ను కూడా మన ఆధీనంలోకి తీసుకురాలేకపోయారు అని కవిత పేర్కొన్నారు.

కాళేశ్వరం ద్వారా సూర్యాపేట జిల్లాలో గోదావరి జలాలను కేసీఆర్ పారించారని కవిత గుర్తు చేశారు. కృష్ణా పరివాహక ప్రాంతంలోనూ గోదావరి నుంచి నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది. కేసీఆర్ హయాంలో కోదాడ నియోజకవర్గానికి కాళేశ్వరం ద్వారా లక్షా 22 వేల ఎకరాలకు నీళ్లు అందించారు. ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదని ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని సవాలు చేస్తున్నాను. ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదు..? మేడిగడ్డ పాడయిందా..? రాజకీయ కక్షతోనే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని ఇంజనీర్లు చెబుతున్నారు. మరో 40 రోజుల పాటు నీళ్లు ఇస్తేనే పంటలు చేతికొచ్చే అవకాశం ఉంటుంది. పోయిన ఏడు నీళ్లు ఇవ్వక సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో 4 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయింది. ఈ మొత్తం వ్యవహారానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యత వహించాలి అని కవిత డిమాండ్ చేశారు.

సూర్యాపేట జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయంటే ఆ పాపం, ఉసురు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తగులుతుంది. జిల్లా మంత్రియే కాకుండా సాగునీటి శాఖ మంత్రిగా ఉండి ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వని మంత్రి ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే. రోజంతా కేసీఆర్‌ను తిట్టుకుంటూ తిరిగితే కాంగ్రెస్ నాయకులకు ఒరిగేదేమీ లేదు. కేసీఆర్ ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల ప్రేమతో పరిపాలించారని కవిత తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ.. ఏకసభ్య కమిషన్ కాలపరిమితి పొడిగించిన

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో ఎస్సీ వర్గీకరణపై సమగ్ర అధ్యయనం చేసేందుకు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ కాలపరిమితిని ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఎస్సీల వర్గీకరణపై అధ్యయనం చేసి సిఫార్సు చేసేందుకు జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్‌గా నవంబరు 11న బాధ్యతలు చేపట్టారు. సమగ్ర అధ్యయనం చేసి 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం కోరింది. జనవరి 10న అరవై రోజుల గడువు ముగియడంతో జనవరి 11 నుంచి ఫిబ్రవరి 10 వరకు పొడిగించారు. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ ఇటీవలే నివేదిక సమర్పించింది. ఎస్సీ వర్గీకరణకు చట్టరూపం రావల్సి ఉండటంతోపాటు మరోవైపు పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పునఃపరిశీలించాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో కమిషన్ కాలపరిమితిని మార్చి 10 వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## తెలంగాణ హైకోర్టులో వాదనలు వినిపిస్తూ కుప్పకూలిన న్యాయవాది

మొదటిపేజీ తరువాయి

వివరాల్లోకి వెళితే.. న్యాయవాది వేణుగోపాలరావు 21వ కోర్టు హాలులో ఓ కేసుకు సంబంధించి వాదనలు వినిపిస్తున్న సమయంలో ఒక్కసారిగా కూప్పకూలారు. గమనించిన తోటి న్యాయవాదులు వెంటనే అతన్ని అంబులెన్స్‌లో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వేణుగోపాలరావు గుండెపోటుతో మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. న్యాయవాది మృతికి సంతాప సూచకంగా 21వ కోర్టులో పిటిషన్ల విచారణను న్యాయమూర్తి నిలిపివేశారు. మిగతా కోర్టుల్లోనూ అత్యవసర పిటిషన్లు, పాస్ ఓవర్ పిటిషన్లను విచారించి.. రెగ్యులర్ పిటిషన్లను వాయిదా వేశారు.

# కోరుట్ల నియోజక వర్గంలో బిసిల నాయకత్వం గతించిన చరిత్ర !

**ప్రత్యేక వ్యాసం**

**గజెల్లి రాజేంద్ర ప్రసాద్, కోరుట్ల**

నైజాం స్టేట్ పాలన ముగిసి సమైఖ్య ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు తెలంగాణలో వెలమ,రెడ్డి సామాజిక వర్గాల రాజకీయ ఆధిపత్యం కొనసాగుతున్నది.

**సంఖ్యా పరంగా వెలమలది చాలా చిన్న వర్గం.**
**కానీ మొదటి నుండి వెలమలు పాలక వర్గం.**

నైజాం కాలంలో రూమీ టోపి పెట్టుకుని తిరిగిన వెలమలు, స్వతంత్ర రాజ్యం లో ఖాదీ టోపీ పెట్టుకుని కాంగ్రెస్ రాజ్యంలో తమ ఆధిపత్యాన్ని నిలుపుకున్నారు.

పోరాటం చెయ్యడం తప్ప పాలన అంటే తెలియని, రాజకీయ అధికారం అంటే తెలియని బిసి కులాలు ఉద్యమాలకు మాత్రమే పరిమితమయ్యారు.స్వతంత్ర దేశంలో మారుతున్న కాలంలో కష్టపడి ఆర్థికంగా ఎదిగిన బిసిలు వ్యాపారాలకు, చదువులు ఉద్యోగాలకు పరిమితమయ్యారు.అధికారం రుచి తెలియని బిసి కులాలు, బాంచన్ కాల్లు మొక్కుత అనే స్థితి నుండి ఎదగడం ప్రారంభించారు.

కమ్యూనిస్టుల నైజాం వ్యతిరేక పోరాట కాలం నుండి, నక్సలైట్ల భూస్వామ్య వ్యతిరేక పోరాటం వరకు బిసి లు ఎప్పుడూ యోధులు మాత్రమే.పాలకుల కొరకు, రాజుల కొరకు సైన్యం చచ్చిపోతుంది.సైనికులు చనిపోయి రాజులను గెలిపిస్తారు.బిసిల ఎస్సీలు ఇలా అగ్రవర్ణాల ఆధిపత్య కోటకు పునాదులుగా మాత్రమే ఉపయోగ పడ్డారు.కాకపోతే ఈ పోరాటాలు బలహీన వర్గాలకు చెందిన బిసి ఎస్సీల బిడ్డల త్యాగాలు ఆయా కులాల్లో స్వాభిమానాన్ని మాత్రం పెంచాయి.తెలంగాణలో ప్రజలు నైజాం అరాచకాలకు,వారి తొత్తులైన దొరలకు వ్యతిరేకంగా ఎక్కడికక్కడ పోరాటాలు చేసారు.ఆ పోరాటాలకు దిక్సూచిగా కమ్యూనిస్టులు మార్గదర్శనం చేస్తూ నాయకత్వం వహించారు.తెలంగాణల సాయుధ పోరాటం అచ్చంగా ప్రజా పోరాటం. ఈ ప్రజా తిరుగుబాటుకు కమ్యూనిస్టులు సాయుధ పోరాట రూపాన్ని జోడించారు.నైజాం వ్యతిరేక పోరాటంలో అసువులు బాసింది బిసిలు,దళితులు.తర్వాత కాలంలో తలెత్తిన నక్సలైట్ల ఉద్యమాల్లో కూడా బిసి ఎస్సీల బిడ్డలు భూస్వామ్య ఆధిపత్యాన్ని అణచివేతను ఎదిరించారు.తెలంగాణ సాయుధ పోరాటంలో ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగురవేసిన బలహీన వర్గాల వ్యక్తులు,నాయకులుగా ఎదిగారు.అందులో కొందరు రాజకీయ అధికారం వైపు అడుగులేసారు.నైజాం వ్యతిరేక పోరాటంలో తెలంగాణలో బిసిల నాయకత్వం రూపుదుద్దుకున్నది.నాడు దొరల సవారీ కచ్చురం అంటే ఎడ్ల బండి ముందు పైలెట్ లాగా ఒక చాకలి పరుగెత్తేవాడు.ఆ అరాచకాన్ని ఎదిరించిన ఆనాటి యువకులైన వాసం శంకరయ్య, అంబల్ల రాజారాం,గంగుల భూమయ్య లాంటి వారు దొరల బండిని ఆపి చాకలిని బండిలో కూర్చుండబెట్టి పంపేవారు.ముగ్గురు నాయకులు పద్మశాలి కులానికి చెందిన బిసిలు. మళ్ళీ ఇలా మనుషులను హీనంగా చూస్తే మిమ్మల్ని పరుగెత్తిస్తామని దొరలకు వార్నింగ్ ఇచ్చిన తొలితరం తిరుగుబాటు వల్ల ఈ ప్రాంతంలో బీసీలల్లో ఎస్సీలల్లో వ్యక్తిత్వం ఏర్పడింది.ఆరోజుల్లో బీసీల్లో పద్మశాలి కులం నుండి తిరుగుబాటు చేసిన వారు సిరిసిల్ల,పెద్దపెల్లి,కొత్తపల్లి లాంటి ప్రాంతాల్లో ప్రజా నాయకులుగా గుర్తించబడి ఎదిగారు.1948 లో స్వతంత్ర భారతంలో కలిసిన నైజాం రాజ్యంలో మొట్టమొదటి సారి 1952 సం.లో ఎన్నికలు జరిగాయి.అప్పుడు కోరుట్ల మెట్టుపల్లి ఒకే నియోజక వర్గంలో ఉండేది. ఈ రెండూ అప్పుడు పెద్ద గ్రామాలు.ఈ రెండు గ్రామాల్లోని బిసి ఎస్సీలు కలిసికట్టుగా ఉండే వారు.అప్పుడు మెట్టుపల్లి నియోజక వర్గ కేంద్రంగా ఉంటే, కోరుట్ల పంచాయతీ సమితి బ్లాక్ కేంద్రంగా ఉండేది.కోరుట్ల మెట్టుపల్లి లో పద్మశాలీలు ఎన్నికల రాజకీయాల్లో దొరలతో పోటీ పడ్డారు. మెట్టుపల్లి మొదటి ఎమ్మెల్యేగా స్వర్గీయ శ్రీ గంగుల భూమయ్య స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఎన్నికయ్యాడు.కోరుట్ల సమితికి మొట్టమొదటి అధ్యక్షుడిగా స్వర్గీయ శ్రీ అంబల్ల రాజారాం ఎన్నికయ్యాడు.అప్పుడు ఎమ్మెల్యే కంటే సమితి అధ్యక్షుడికి ఎక్కువ ప్రాధాన్యత అధికారం ఉండేది.ప్రత్యక్ష పాలన సమితి అధ్యక్షుని చేతిలో ఉండేది.నియోజక వర్గంలో అప్పుడు కోరుట్ల ఒక్కటే అతి పెద్ద ఊరు. నైజాం కాలం నుండి బల్దియా కమిటీ గా పిలువబడే కోరుట్ల మున్సిపాలిటీకి స్వర్గీయ శ్రీ వాసం శంకరయ్య పిడిఎఫ్ పార్టీ తరపున చైర్మన్ గా పోటీచేసి మొత్తం 26 మంది వార్డ్ మెంబర్లను గెలిపించుకున్నాడు.పిడిఎఫ్ అంటే కమ్యూనిస్టుల నాయకత్వంలోని ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్. అప్పటికి కోరుట్ల మెట్టుపల్లి లో కమ్యూనిస్టు పార్టీ ప్రవేశించలేదు.కమ్యూనిస్టుల మొదటి రూపం పిడిఎఫ్.అప్పటి వెలమ సామాజిక వర్గ దొరలు ఈ ముగ్గురినీ కాంగ్రెస్ పార్టీలో ప్రాముఖ్యత లేకుండా చేసి నిరాదరణకు గురిచేసి కాంగ్రెస్ టిక్కెట్లు ఇవ్వకపోతే, వీరు ముగ్గురూ కాంగ్రెస్ కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి పోటీ చేసి గెలిచారు.పెద్ద గ్రామాలైన కోరుట్ల మెట్టుపల్లి కలిసి ఉంటే మాకు రాజకీయ అధికారం దక్కదని భావించిన దొరలు నియోజక వర్గ విభజనలో మెట్టుపల్లి నియోజక వర్గం నుండి కోరుట్ల ను విడదీశారు.ఈ రెండు పట్టణాల మధ్యలో పోటీ సృష్టించి రెండు పట్టణాల మధ్య ఐక్యతను దూరం చేసారు.ఆ దూరం ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నది.

నియోజక వర్గ విభజనలో భాగంగా కోరుట్లను మారుమూల బుగ్గారం నియోజక వర్గంలో కలిపి, మెట్టుపల్లి కేంద్రంగా పాత నియోజక వర్గం కొనసాగించారు.

ఆ రోజుల్లో బిసి సామాజిక వర్గాల్లో మొట్టమొదటి చైతన్యం పద్మశాలి కులంలో వచ్చింది. తర్వాత కాలంలో గౌడ సామాజిక వర్గంతో పాటు ఇతర బిసి కులాలు కూడా చైతన్యవంతమవుతూ వచ్చాయి.

నియోజక వర్గ విభజన ద్వారా ఈ బిసి కులాల ఆధిపత్యాన్ని తగ్గించి వెలమ కులానికి చెందిన ధర్మారం హన్మంతరావు, ఇటిక్యాల సత్యనారాయణ రావు, మెట్టుపల్లి విజయ రంగారావు, ముత్యంపేట వేంకటేశ్వర రావు లు రాజకీయ ప్రాబల్యం పెంచుకున్నారు.

పోరాటం ప్రభావం తగ్గి, వాస్తవ జీవితంలోనికి ప్రవేశించిన బిసి కులాల వారు జీవన పోరాటంలో మునిగిపోయి రాజకీయ ఆకాంక్షలకు దూరంగా జరిగారు.మెల్లమెల్లగా ఆ తరం వృద్ధాప్యంలోనికి ప్రవేశించింది. పోరాటం చేసిన తరం చురుకుదనం కోల్పోయింది.ఎమర్జెన్సీ తరువాత కాంగ్రెస్ పార్టీ పిలిచి మరీ శ్రీ అంబల్ల రాజారాం గారికి బుగ్గారం నియోజక వర్గ అభ్యర్థిగా టికెట్ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో రాజారాం గారు గెలిచారు. వీరి తర్వాత బిసి స్వాభిమాన జెండా ఎగురవేసింది కాపు వర్గం నుండి స్వర్గీయ శ్రీ కొమిరెడ్డి రాములు గారు. అలుపెరుగని పోరాటం చేసిన కొమిరెడ్డి రాములు గారు ఒకసారి, వారి శ్రీమతి స్వర్గీయ కొమిరెడ్డి జ్యోతి ఒకసారి ఎమ్మెల్యేలుగా పోరాడి గెలిచారు. ఇక బిసిల పోరాట పటిమ వారితోనే ముగిసి పోయింది.బుగ్గారం నుండి రాయికల్ కు చెందిన బిసి పద్మశాలి స్వర్గీయ శ్రీ కడకుంట్ల గంగారాం గారు కాంగ్రెస్ నుండి ఎమ్మెల్యేగా ఒకసారి గెలిచారు.స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీ స్థాపించి బిసి కులాల నాయకత్వాన్ని ప్రోత్సహించారు.అప్పుడు బుగ్గారం నియోజక వర్గం నుండి శ్రీ శికారి విశ్వనాథం గారు ఎమ్మెల్యేగా రెండు సార్లు గెలిచాడు. ఇక్కడితో బిసిల అవకాశాలు తగ్గిపోయాయి.రాజకీయ అధికారం లేక పాలక వెలమ సామాజిక వర్గం పట్టుదలతో తమ ఆధిపత్యం కొరకు చాకచక్యంగా పనిచేస్తూ వచ్చారు.తెలుగుదేశం పార్టీ పొత్తుతో 1985 లో బిజెపి అభ్యర్థి శ్రీ సీహెచ్.విద్యాసాగర్ రావు మెట్టుపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యేగా గెలిచి వరుసగా విజయాలు సాధించాడు.మహారాష్ట్రలో ఆర్ఎస్ఎస్ సంపర్కం కలిగి బిసిలు ముఖ్యంగా పద్మశాలి కులానికి చెందిన వారు,సహజంగా బిజెపి గెలుకు తీవ్రంగా కృషి చేసారు.నక్సలైట్ల ఎన్నికల బహిష్కరణ పిలుపును ధిక్కరించి బిజెపి విద్యాసార రావు గెలుపు కొరకు ప్రాణాలొడ్డి పనిచేసారు.విద్యాసాగర్ రావు గెలుపు ఖ్యాతి సంపూర్ణంగా బిసిలకే దక్కుతుంది.ఇటుపక్క బుగ్గారంలో స్వర్గీయ శ్రీ జువ్వాడి రత్నాకర్ రావు మొదట ఇండిపెండెంట్ గా గెలిచి తర్వాత వరుసగా గెలుస్తూ వచ్చాడు.నాయకత్వ సామర్థ్యం కోల్పోయిన బిసిలు వెలమల వెంట నడవడం ప్రారంభమయ్యింది.కోరుట్ల మెట్టుపల్లిలో బిజెపిలో బిసిలు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ ఆర్థిక లోటుతో, నక్సలైట్లతో వైరం వల్ల బిసిలు పోటీకి దిగే సాహసం చెయ్యలేక పోయారు.మెట్టుపల్లి, బుగ్గారం నియోజక వర్గాల్లో ఏక కాలంలో ఎమ్మెల్యేలుగా ఉన్న విద్యాసాగర్ రావు,రత్నాకర్ రావు లు, తమకు పోటీ పడే ప్రత్యామ్నాయ బిసి నాయకత్వం ముందుకు రాకుండా అడ్డుకట్టగా మారారు. ఈ ఇద్దరు వెలమ సామాజిక వర్గ ఎమ్మెల్యేల పనితీరు వల్ల బిసి లు ఎదగలేక పోయారు. తమ ఉనికి కొరకు బతుకు పోరాటంలో మునిగిపోయిన బిసిలు రాజకీయ ఆకాంక్షలకు దూరంగా జరిగారు.బిసి రాజకీయ వ్యూహ దురందరుల, పోరాట వీరుల మరణం తర్వాత అంతటి పటిమ గల బిసి నాయకుల కొరత మొదలయ్యింది.హార్డ్ కోర్ బిసి నాయకులు ఉన్నప్పటికీ,ఆర్థిక లోటుతో రాజకీయ ఎత్తుగడలో వెనుకబడి పోయారు.మెల్లగా బిసిలు సిద్ధాంతాలకు,ఆదర్శాలకు బంధీ అయిపోయారు. ఎమ్మెల్యేగా పోటీ చెయ్యగలిగే సమర్థత లేని బిసి కార్యకర్తలు అన్ని పార్టీల్లో పుష్కలంగా నిండిపోయారు తప్పితే నాయకత్వ స్థానానికి ఎదగలేక పోయారు.ఇప్పుడు బిసిలు కేవలం చిన్న చిన్న పదవుల వరకే పరిమితమయ్యారు. ఎక్కువలో ఎక్కువ జెడ్పీటీసీ పదవుల వరకే బిసిలు ఎదుగుతున్నారు.బిసి కులాల్లో ప్రధానంగా పద్మశాలి, మున్నూరు కాపులు,ఇతర ప్రభావ శీల కాపులు,ముదిరాజ్, గౌడ, గంగపుత్ర, విశ్వబ్రాహ్మణ మొదలగునవి అధిక జనాభా కలిగిన కులాలు.మొదటి నుండి ఆర్థిక బలం గల వైశ్యులు కూడా బిసి లతో సత్సంబంధాలు కలిగి ఉన్నవారే.కుల జనాభా ఎంత ఉన్నా, నాయకుడు స్వయంగా తయారు కావాల్సిందే. కాలం గడిచిన కొద్దీ మెల్ల మెల్లగా ఎమ్మెల్యే పదవి అనేది బిసి కులాలకు అందని ద్రాక్ష పండుగా మారింది.బిసి వర్గాల్లో పోరాట పటిమ, పట్టుదల ఉన్న వ్యక్తుల కొరత ఏర్పడింది.నాటి వెలమ సామాజిక వర్గ ఆధిపత్యం మళ్ళీ బలపడింది.ఇప్పుడు అన్ని పార్టీల్లో కేవలం వెలమ సామాజిక వర్గ నాయకులే ఆధిపత్య స్థానాల్లో ఉన్నారు.బిఆర్ఎస్ అయినా, కాంగ్రెస్ అయినా, బిజెపి అయినా ఇప్పుడు వెలమలు మాత్రమే ప్రముఖంగా ఉన్నారు.




నాలుగుసార్లు మెట్టుపల్లి,కోరుట్ల నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గారు, ఇప్పుడు వారి కొడుకు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ రావు వెలమ సామాజిక వర్గానికి చెందినవారే.కాంగ్రెస్ నుండి కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జిగా ఉన్న జువ్వాడి నరసింగరావు వెలమ సామాజిక వర్గమే.ఇంకో కాంగ్రెస్ నాయకుడు కల్వకుంట్ల సుజీత్ రావు కూడా వెలమ సామాజిక వర్గీయుడే..ఒకసారి ఎమ్మెల్యేగా పోటీచేసిన సురభి భూం రావు, బీజేపీలో ఆక్టివ్ గా ఉన్న అతని కుమారుడు సురభి నవీన్ రావు కూడా వెలమ సామాజిక వర్గానికి చెందిన వారే.బిజెపి నుండి ఆశావహునిగా ఉన్న డాక్టర్ రఘు గా పిలవబడే శ్రీ చిట్నేని రాఘవేందర్ రావు కూడా వెలమ సామాజిక వర్గానికి చెందిన వాడే.బిసి పేరుతో ఎమ్మెల్యే అభ్యర్తులమని చెప్పుకుంటున్న వారు అందరి ఆమోదం పొందలేక, జనాన్ని వెంట తిప్పుకోలేక,జనం వెంట నడవలేక వెనుక బడి పోతున్నారు.దీనివల్ల బిసిల నుండి నాయకత్వం రావడం లేదని పరిశీలకుల అభిప్రాయం.ఇక ఏ మార్గంలేక, బిసి నాయకుడు కానరాక,బిసి లంతా అగ్రవర్ణ వెలమ సామాజిక వర్గ నాయకుల వెనక తిరగడానికి ఉత్సాహ పడుతున్నారు.ఒకవేళ బిసిలల్లో నాయకత్వ స్పృహ, ఉత్సాహం ఉన్నా బిసి నాయకులకు ఆయా పార్టీల అధినాయకత్వం ఆదరణ ఉండదు.ఉత్సాహం తెలివి ధైర్యం ఉన్న బిసి నాయకులు ఆర్థికంగా వెనకబడి పోయారు. ఆర్థికంగా బలంగా ఉండి కేవలం ఎన్నికల సీజన్లో గెస్ట్ ఆర్టిస్ట్ గా పోటీకి వచ్చే బిసిలకు మద్దతు దొరకదు.జనం మద్దతు పొంది నిరంతరం జనంలో ఉండే ఓపిక ఉన్న బిసి నాయకులు కనిపించక కోరుట్ల నియోజక వర్గ రాజకీయం బిసిలకు అందకుండా పోయింది.వెనక బడిన వర్గాల్లో బిసి నాయకుడు కనుచూపు మేరలో కనిపించడం లేదు.

మెట్టుపల్లిలో కొమిరెడ్డి రాములు నాయకుడిగా ఎదుగుతున్న సమయంలో ఎస్సీ సామాజిక వర్గ నాయకుడు శ్రీ బర్ల సాయన్న ఎమ్మెల్యేగా ప్రభావవంతమైన పోటీ ఇచ్చాడు.శ్రీ సాయన్న పోటీ వల్ల కాంగ్రెస్ కు రావాల్సిన ఎస్సీ ఓట్లు చీలిపోయి బిజెపి విద్యాసాగర్ రావు గెలిచాడు. ఆ రోజుల్లో అణగారిన వర్గాలకు, కమ్యూనిస్టు భావజాలంతో ప్రభావితమైన వారికి సాయన్న ఒక నాయకుడిగా కనిపించాడు.శ్రీ సాయన్న కూడా అప్పుడు ప్రజా సమస్యలపైన పోరాటం చేసిన యోధుడిగా పేరు గడించాడు.కానీ కారణమేదైనా శ్రీ సాయన్న తర్వాత కాలంలో రాజకీయంగా క్రియా శీలంగా లేకపోవడంతో బడుగు బలహీన వర్గాల నాయకుని కొరత ఏర్పడింది.మొత్తానికి రాజకీయ పోరాట యోధుల శకం ముగిసింది.శ్రీ సాయన్న తర్వాత ప్రభావం చూపగలిగిన బిసి నాయకుడు గానీ, ఎస్సీ నాయకుడు గానీ కనిపించడం లేదు.మొత్తం కోరుట్ల నియోజక వర్గంలో ఇప్పుడు ఎస్సి సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ పేట భాస్కర్ ఒక్కడే కొంతలో కొంత మెరుగు అనిపిస్తున్నాడని జనాభిప్రాయం.తెలంగాణ సాధనకు పోరాటంలో ముందు వరుసలో నడిచిన డాక్టర్ భాస్కర్ తెలంగాణ ప్రజాసంఘాల నాయకుడిగా విస్తృత పరిచయాలు కలిగిన వాడు.అటు కమ్యూనిస్టు ఇటు బిజెపి క్యాడర్ తో స్నేహాలు కలిగిన భాస్కర్ కు ఉన్న ప్రధాన లోటు డబ్బు.ఆర్థిక దన్ను ఉంటే బిసి ఎస్సీల మద్దతు సంపాదించే అవకాశం ఒక్క డాక్టర్ పేట భాస్కర్ కే ఉందన్నది విస్మరించవీలులేనిది.కోరుట్ల నియోజక వర్గంలోని జనంతో పాటు, అన్ని పార్టీల నాయకులతో పరిచయాలు,కోరుట్ల బయట కూడా అందరితో ఆత్మీయ సంబంధాలు కలిగిన డాక్టర్ పేట భాస్కర్ గానీ, అలుపెరుగని అతని లాంటి ఒక నాయకుడు వస్తే కోరుట్ల నియోజక వర్గ ప్రజలు వెంట నడిచే అవకాశాలు కనిపిస్తున్నాయని రాజకీయ అంచనాలు వినిపిస్తున్నాయి.కోరుట్ల నియోజక వర్గంలో ఒకనాటి బిసిల ప్రాభవం వస్తుందా రాదా అన్న విషయాన్ని సమయం తేల్చాల్సిందే.ఆ సమయాన్ని శాసించి, రంగంలో నిలిచి పోరాడే బిసి లేదా ఎస్సీ నాయకునికి స్వాగతం పలకడానికి కోరుట్ల నియోజక వర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారు.రాజకీయ అధికారానికి ముందుగా కావాల్సింది ధృఢ సంకల్పం, నాయకత్వ ప్రతిభ. ఆ ప్రతిభ తో పాటు ప్రజా సంబంధాలు, నిరంతరం జనంలో తిరుగుతూ, పై స్థాయిలో కూడా పనులు సాధించగలిగే సత్తా ఉండి విస్తృత రాజకీయ యంత్రాంగ ఉన్న బిసి నాయకునికి డబ్బు అండ సమకూరుతుంది.ఆ దమ్మున్న బిసి బాహుబలి కొరకు కోరుట్ల నియోజక వర్గం ఎదురు చూస్తున్నది.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్ అందజేత

**కూకట్ పల్లి కరపత్రం ఫిబ్రవరి 18**



కూకట్ పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ డివిజన్ కు చెందిన భూసాని శ్రావణికి (36) మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిది చెక్స్ ను కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ మంగళవారం ఆయన కార్యాలయంలో వారి కుటుంబసభ్యులకు 54వేల 500 రూపాయలు చెక్ ను కాంగ్రెస్ పార్టీ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, శివ చౌదరి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుతాం: సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి క్రరపత్రం ఫిబ్రవరి 18**

తెలంగాణ రాష్ట్రంలో కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ఈవి పాలసీలను తీసుకొచ్చామని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం వెల్లడించారు. మంగళవారం న్యూ బోయిన్ పల్లి లోని నెక్సా షోరూంలో ఈ విటారా ఫస్ట్ ఎలక్ట్రికల్ కారు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జనరల్ మేనేజర్ సురేష్ బాబు, సీఈఓ హరే రామ్ సింగ్, సీనియర్ మేనేజర్ రమణారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఈవీ పాలసీ వాహనదారున్ని ఆకర్షించడంతోపాటు కార్లు, ఆటోలు, మోటార్ సైకిల్ కొనుగోలు క్రమంగా పెరుగుతూ వస్తుందని పెట్రోల్, డీజిల్ తో నడిచే వాహనాల వల్ల కాలుష్యం పెరుగుతుందంటూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకుందని వెల్లడించారు. ఎలక్ట్రిక్ వాహనాల ఉపయోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రోడ్డు టాక్స్ తో పాటు రిజిస్ట్రేషన్ చార్జీలను తగ్గించినట్లు గుర్తు చేశారు. హైదరాబాద్ ను కాలుష్య రహితంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని డీజిల్ వాహనాలు స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టిందని ఆదాయం కంటే హైదరాబాదులో నివసించే ప్రజల ఆరోగ్యమే తమకు ముఖ్యమని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం





ఫ్యూచర్ సిటీ లో ఈవీ రంగానికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు.ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణ ప్రోత్సహించడానికి అనేక ప్రాంతాలలో ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. తెలంగాణ ఎలా అభివృద్ధి చెందుతుందో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు, విధానాలను తీసుకుంటుందో ప్రపంచవ్యాప్తంగా అందరూ ఆసక్తిగా గమనిస్తున్నారా అని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ రాజ్ పుత్, హేమంత్, గజానంద్ శేఖర్, రాము గౌడ్ తో పాటు నెక్సా షోరూం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేరల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

-తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి




**కరపత్రం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18**
తాండూర్ సర్కిల్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు నియంత్రించేందుకు, ప్రజలకు దగ్గర అయ్యేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి తెలిపారు. మంగళవారం ఉదయం తెల్లవారుజామున సర్కిల్ పరిధిలోని మాదారం టౌన్షిప్ లో రామగుండం కమిషనర్ శ్రీ వి శ్రీనివాసరావు (ఐపీఎస్) ఐజి , మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని 50ద్విచక్ర వాహనాలను, 10 ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు సి. ఐ తెలిపారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి , ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుసుకునేందుకు మరియు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారా వంటి విషయాలు తెలుసుకెందుకు ఈ ప్రోగ్రామ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.వాహన దారులు తప్పకుండా అన్ని డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి కొత్త చట్టాలలో జరిమానాలు, శిక్షలు పెంచడం జరిగిందన్న విషయన్ని ప్రజాలు గ్రహించాలని అన్నారు.మహిళల భద్రతే పోలీస్ ప్రధాన లక్ష్యం అని, మహిళ పట్ల, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలుచేపట్టి కేసులు నమోదు చేయడం జరుగుతుంది, వారి రక్షణ కోసం షి టీమ్స్ నిరంతరం పని చేస్తున్నాయని అన్నారు..వాహనాలకు సంబంధించి సరైన ధృవ పత్రాలు చేక్ చేసి తమ వాహనాలు తిరిగి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులు గా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజల రక్షణ కొరకు పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు అని తెలిపారు. వ్యాపార సముదాయాల దగ్గర, కాలనీ లలో, మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సి ఐ తెలిపారు. మీ కాలనీ లో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లేదా డయల్ 100 కు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు.అలగే సైబర్ నేరాల పాట్ల జాగ్రత్తగా ఉండాలనీ, మొబైల్ ఫోన్స్ లను జాగ్రత్తగా వినియోగించాలని, చిన్న చిన్న తప్పులతో విలువైన డబ్బులను పోగొట్టుకోవద్దు అని, ఎవరైనా సైబర్ నేరాల కు గురైతే వెంటనే 1930 కు కాల్ చేయలని లేదా లోకల్ పోలీస్ లను సంప్రదించాలని అన్నారు. అనంతరం పొక్సో కేసుల నమోదు, శిక్షలు , బాల్య వివాహాలు, బాల్య కార్మిక వ్యవస్థ పర్యవ్యాసనల గురించి, ట్రాఫిక్ రూల్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ , మాదారం ఎస్సై సౌజన్య, పోలీస్ సిబ్బంది ,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఎల్బీనగర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఏకగ్రీవ ఎన్నిక

**కరపత్రం దిన పత్రిక రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి**



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఎల్బీనగర్ (తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అనుబంధ సంస్థ) అధ్యక్షుడిగా కొత్త రవి గుప్తా ఈరోజు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఎల్బీనగర్ సర్వసభ్య సమావేశం జరిగినది ఈ సర్వసభ్య సమావేశంలో 2025 2027 కి గాను అధ్యక్ష ఎన్నికలు నిర్వహించాలని చర్చించడం జరిగినది ఈ చర్చలనే భాగంగా ఎల్బీనగర్ వాస్తవ్యుడైన కొత్త రవి గుప్తా గారిని ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నికల అధికారి మంచి కంటి రమేష్ గుప్తా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాగభూషణం గుప్తా గౌరవ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రధాన కార్యదర్శి తేలుకుంట్ల అశోక్ కుమార్ గుప్తా కోశాధికారి ఉప్పల నగేష్ గుప్తా మరియు ముఖ్య సలహాదారుల గారి సమక్షంలోఎన్నుకోవడం జరిగినది

**కొత్త రవి గుప్త మాట్లాడుతూ**

పేద ఆర్యవైశ్యుల బాధలు నాకు తెలుసు అన్నారు పేద ఆర్యవైశ్యులలో ఎవరైనా మంచిగా చదువుకొని ఉన్నత చదువుల గురించి పైసల్ లేక బాధపడే వారికి తన వంతు సహాయం చేస్తానన్నారు అలానే వైద్యం వివాహం మరే ఏ ఇతర సమస్యలు తన దృష్టికి వచ్చిన వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో మరియాల రాజు కాసం నాగరాజు పురుషోత్తం మొగుడంపల్లి ప్రవీణ్ బొమ్మిడి సత్యం జయారపు రవీందర్ అంజయ్య కేతవరపు రమణ చిలువేరు శేఖర్ కాసం చంద్రశేఖర్ ఉడుతా శ్రీనివాస్ ఉప్పల విజయ్ ఉప్పల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## శివంపేట్ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎలక్షన్ పోలింగ్ బూత్ ను పరిశీలించిన మెదక్ ఎస్.పి. ఉదయ్ కుమార్ రెడ్డి

– ఎలక్షన్ పోలింగ్ బూత్ ఏర్పాటు కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశం




**కరపత్రం తెలుగు దినపత్రిక ఫిబ్రవరి 18, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఎమ్మెల్సీ ఎలక్షన్ పోలింగ్ బూత్ ను మెదక్ జిల్లా శివంపేట్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలను మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సందర్శించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోనుటకు పాఠశాలకు సంబంధించి తగు జాగ్రత్తలు గురించి ఆదేశించడం జరిగింది, అదేవిధంగా స్థానిక శివంపేట్ మండల పోలీస్ స్టేషన్ ను సందర్శించి పలు రికార్డులను పరిశీలించి కేసుల పరిష్కారంలో కీలక పాత్ర పోషించాలని, గ్రామాలలో అవాంఛనీయ సంఘటనలు ఏర్పడకుండా దొంగతనాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి చట్టపరమైనటువంటి తగు సలహాలు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ సీ.ఐ రంగా కృష్ణ, శివంపేట ఎస్.ఐ. మధుకర్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సిఐ రాజేష్ ని సత్కరించిన బీజేపీ నాయకులు

**కరపత్రం కూకట్ పల్లి ఫిబ్రవరి 18**




కూకట్ పల్లి నూతన సిఐ గా బాధ్యతలు చేపట్టిన సిఐ రాజేష్ ను మంగళవారం భారతీయ జనతా పార్టీ వివేకానంద నగర్ డివిజన్ నాయకులు కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్చాలని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన సీఐ మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సహకరించాలని, నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదే విధంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సతీష్ రెడ్డిని సైతం శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ వంశీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. భాస్కర్ రెడ్డి నేతలు మల్లికార్జున్ రెడ్డి, సిహెచ్.వేణుగోపాల్, బి.కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అందరాని లోకానికి పోయాను

**కరపత్రం దినపత్రిక మాధవపట్నం**



కాకినాడ జిల్లా పెద్దాపురం సామర్లకోట మండలం మాధవపట్నం గ్రామంలో ఇటీవల జరిగిన వివాహిత లక్ష్మి దేవి ఉరివేసుకొని చనిపోయిన దృశ్యం అందరికీ తెలిసినదే సోమవారం రాత్రి సామర్లకోట పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి కి పోస్ట్ మటానికి తరలించారు పోస్టుమార్టం అనంతరం తిరిగి మృతదేహాన్ని స్వర్ గ్రామానికి మాధవపట్నం య పేట ప్రజలు తీసుకొని రావడం ప్రజలంతా కన్నీరు మున్నీరై విలపించారు మృతి రాలు తండ్రి సిద్ధాంతపు భద్రం పెదనాన సిద్ధాంతపు గణేష్ చిన్నాన సిద్ధాంతపు నాగేంద్ర మృతురాలి తల్లి కుమారి నానమ్మ వెంకయ్యమ్మ కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు కన్న కూతురిని పోగొట్టుకున్న మంటున్న కుటుంబ సభ్యులు రాత్రి 8 గంటలకు దానసంస్కర కార్యక్రమం పూర్తిచేసారు

## ఎమ్మెల్సీ దళిత అభ్యర్థి దేవతి శ్రీనివాస్ పై దాడికి పాల్పడ్డ నరేందర్ అతని అనుచరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

– తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బి.వెంకట య్యకు మెమో రాండం


**కరపత్రం దినపత్రిక తెలంగాణ రాష్ట్ర బ్యూరో ఫిబ్రవరి 18**



హైదరాబాదులోని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకట య్యను దళిత సంఘాల నాయకులు కలిసి ఇటీవల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రచారం నిర్వహిస్తున్న దళిత ఎమ్మెల్సీ అభ్యర్థి దేవతి శ్రీనివాస్ పైన ఆల్ఫోర్స్ స్కూల్స్ యజమాని ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తన అనుచరులతో ఫిబ్రవరి 10, 2025 తారీకు రోజున కరీంనగర్ లో దాడి చేసినందున వారి పైన ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, దేవతి శ్రీనివాస్ మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్,పట్టభద్ర ఎమ్మెల్సీ దళిత అభ్యర్థి కి పోలీసు ద్వారా రక్షణ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకట య్యకు వినతి పత్రం అందజేయడం జరిగింది అని దళిత సంఘాల నాయకులు పత్రికా ముఖంగా తెలియడం జరిగింది.

## ఛత్రపతి శివాజీ జయంతి శోభయాత్రను విజయవంతం చేయండి

**కరపత్రం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18**




తాండూర్ చత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9:45 నిమిషములకు చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా తాండూర్ బస్టాండ్ ఏరియాలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం నుండి బైక్ ర్యాలీతో శోభయాత్ర నిర్వహించడం జరుగుతుంది కావున ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా పెద్దలు యువకులు హిందూసోదరులు బంధు మిత్రులందరు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఛత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

## డీఎంహెచ్ఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం

– వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ సీ. ఉమా గౌరి

**కరపత్రందినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి.డా.ఫిబ్రవరి 18**





జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు ఈ సమావేశంలో కీసర, మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారులు,జిల్లా ఆరోగ్య కార్యక్రమ అధికారులు, మరియు మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లాలో పనిచేస్తున్న డిప్యూటీ సివిల్ సర్జన్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా, ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి మరియు ప్రజలకు మరింత చేరువ అయ్యేలా అవసరమైన సూచనలు డాక్టర్ ఉమా గౌరి అందించారు.

## గందోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**క్రరపత్రం దినపత్రిక తెలంగాణ ప్రతినిధి ఫిబ్రవరి 18**
మహబూబ్ నగర్ పట్టణం లో అతి పురాతనమైన బాగ్ మర్సాబ్ దర్గా లో జరిగిన గందోత్సవం లో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు షాహెద్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాధా అమర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, అజ్మత్ అలి, సాదతుల్లా, సాదుల్లా, హాదీ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## 20న ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం

– కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ ఇంచార్జ్ శ్యామ్ నాయక్ వెల్లడి.

**కరపత్రం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18**
20 గురువారం నాడు వినయ గార్డెన్ బాలాజీ నగర్ కాగజ్నగర్ పట్టణంలో జరిగే జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ఆత్మీయ సమ్మేళనం మరియు సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఆదిలాబాద్ ఇంచార్జ్ మంత్రి పంచాయతీ రాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కంటెన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ రవళి రెడ్డి టీపీసీసీ జనరల్ సెక్రెటరీ దండే విటల్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ ఆసిఫాబాద్ జిల్లా డిసిసి మెంబర్ కొక్కిరాల విశ్వ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వాపురి నరేందర్ రెడ్డి



హాజరవుతారని కావున ఆసిఫాబాద్ నియోజకవర్గ పరిధి పరిసర ప్రాంతంలో ఎమ్మెల్సీ ఓటర్లకు మరియు ఎమ్మెల్సీ ఓటు అర్హులైన కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పక ఈ సమావేశానికి హాజరుకావాలని అదేవిధంగా ఉమ్మడి ఆదిలాబాద్ కరీంనగర్ నిజాంబాద్ మెదక్ జిల్లా పట్టుబదుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నీ భారీ మెజార్టీతో విజయం సాధించేలా కార్యాచరణ ప్రణాళిక ప్రకారం అందరు సమాన్వయం ఐ 100% ఓటు నమోదు అయ్యేలా కృషి చేయాలని మరియు ఈ సమావేశానికి భార్య సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆసిఫాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఐక్యత చాటేలా ఏకమై అభ్యర్థి గెలుపు దిశగా అడుగులు వేయాలని కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజవర్గ ఇన్చార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ ప్రకటనలో తెలిపారు.